




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 9 సంచిక : 191 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | మంగళవారం 17 మార్చి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 191 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | TUE 17 MARCH 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## ఏమిటీ అర్ధరాత్రి బదిలీలు...?

### కేంద్ర ఎన్నికల సంఘంపై మమత ఆగ్రహం

- బెంగాల్‌లో కీలక అధికారులను బదిలీ చేసిన ఈసీ
- ఈసీ నిర్ణయంపై సీఎం మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం
- బీజేపీకి అనుకూలంగా ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపణ
- ఎన్ని మార్పులు చేసినా బెంగాల్‌లో ప్రభుత్వం మారదని స్పష్టం
- తన ఇంటిపై కూడా దాడి జరిగే అవకాశం ఉందని మమత వ్యాఖ్య

- మిగతా 2లో

## రామాయపట్నం నుంచి కడపకు రైల్వే లైన్..

### కేంద్రం ఓకే చెప్పిందన్న సీఎం చంద్రబాబు



- రాష్ట్రంలో పోర్టుల ప్రగతిపై చంద్రబాబు సమీక్ష
- రాష్ట్రాన్ని ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశం
- మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల పనులు వేగవంతం చేయాలని సూచన
- 2026 డిసెంబర్ నాటికి మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల పూర్తికి లక్ష్యం
- ప్రతి 50 కిలోమీటర్లకు పోర్టు, ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు దిశగా ప్రణాళికలు

- మిగతా 2లో

## బీహార్‌లో ఐదు రాజ్యసభ స్థానాలను క్లీన్ స్వీప్ చేసిన ఎన్డీయే

- బీహార్‌లోని ఐదు రాజ్యసభ స్థానాలను గెలుచుకున్న ఎన్డీయే
- సీఎం నితీశ్ కుమార్ సహా ఐదుగురు అధికార కూటమి అభ్యర్థులు విజయం
- ఓటింగ్‌కు దూరంగా ఉన్న నలుగురు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు
- తమ ఎమ్మెల్యేలను బీజేపీ గృహనిర్బంధం చేసిందని కాంగ్రెస్ ఆరోపణ
- ఎన్డీయే విజయానికి దోహదపడిన అసెంబ్లీలో సంఖ్యాబలం



పెన్ పవర్ డెస్క్:బీహార్‌లో జరిగిన ఐదు రాజ్యసభ స్థానాల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. ఐదు స్థానాల్లోనూ తమ అభ్యర్థులను గెలిపించుకుని ప్రతిపక్ష 'మహాగఠ్‌బంధన్'కు గట్టి షాక్ ఇచ్చింది. ఈ విజయంతో ఎన్డీయే కూటమి తమ సంఖ్యాబ లాన్ని మరోసారి నిరూపించుకుంది. ఎన్డీయే తరఫున ముఖ్యమంత్రి, జేడీయూ జాతీయ అధ్యక్షుడు నితీశ్ కుమార్, బీజేపీ నేత నితిన్ నబిన్, కేంద్ర మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్, రాష్ట్రీయ లోక్ మోర్చా

- మిగతా 2లో



## పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి

- నియోజకవర్గ పరిశీలకులతో సజ్జల సమావేశం
- వైసీపీ సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేయాలని సూచన
- కూటమి వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపు

పెన్ పవర్ డెస్క్:గత 15 ఏళ్లుగా వైసీపీ ప్రజల పక్షాన నిలబడిందని, ఇప్పుడు 16వ ఏడాదిలోకి అడుగుపెట్టిన తరుణంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగన్ హయాంలో జరిగిన సంక్షేమ పథకాలను ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని, అదే సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ పరిశీలకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు.ముఖ్యంగా టీడీపీ సాగిస్తున్న తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని

- మిగతా 2లో

# జిల్లాలో జోరుగా సాగుతున్న నకిలీ వస్తువుల విక్రయాలు

- ప్రముఖ బ్రాండ్ల పేర్లు మాదిరిగా నకిలీ వస్తువులు
- నిత్యావసర వస్తువుల నుండి ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు అన్నీ నకిలీలే
- వారపు సంతలలో గిరిజనులకు అంటకడుతున్న వ్యాపారులు
- చిరు వ్యాపారులకు అధిక లాభాల ఆశచూపి అమ్మకాలు జరుగుతున్న వైనం
- నామ మాత్రపు తనిఖీలు కారణంగానే నకిలీ వస్తువుల విక్రయాలకు కారణం







స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 16 :పార్వతీపురం మన్యం జిల్లాలో నకిలీ వస్తువుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నిత్యావసర సరుకులలో ప్రముఖ బ్రాండెడ్ వస్తువుల పేరుతో నకిలీ ఉత్పత్తులు తయారు చేసి జిల్లాలోని చిరు వ్యాపారుల ద్వారా విక్రయాలు సాగుతున్నాయి. ప్రముఖ కంపెనీల పేర్లు మాదిరి గానే నకిలీ వస్తువుల పేర్లు చిన్న అక్షరం మార్పుతో అచ్చంగా అసలైన వస్తువుల పేర్లు లాగా ఉండటంతో అమాయకులైన గిరిజనులు, పల్లెటూరి కూలీలు ఈ నకిలీ వస్తువులను ఒరిజినల్ వస్తువులనుకుని కొనుక్కుంటూ మోసానికి గురౌతున్నారు. ఆహార పదార్థాల మొదలుకొని విత్తనాలు, మందులు, మరియు ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు అన్ని రంగాల్లోనూ ఈ కల్తీ మాఫియా జిల్లాలో విస్తరించింది. నిత్యం వినియోగించే ప్రముఖ కంపెనీలకు చెందిన టీ పౌడర్, కాఫీ, డిటెర్జెంట్ సబ్బులు, డిటర్జేంట్ పౌడర్, స్నానపు సబ్బులు, వంటివి నకిలీ వస్తువులు

- మిగతా 2లో



## హార్ముజ్‌ను రక్షించడానికి వస్తాం కానీ..

### డొనాల్డ్ ట్రంప్‌కు చైనా షరతు

- హార్ముజ్ జలసంధిని సురక్షితంగా ఉంచేందుకు కలిసి రావాలన్న ట్రంప్
- పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను నిలిపివేయాలని చైనా షరతు
- ఉద్రిక్తతలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని అమెరికాకు సూచన

పెన్ పవర్ డెస్క్:హార్ముజ్ జలసంధిని సురక్షితంగా ఉంచేందుకు ప్రపంచ దేశాలు కలిసి రావాలని అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. హార్ముజ్ ప్రభావంతో ఇబ్బందిపడుతున్న చైనా సహా వివిధ దేశాలు ముందుకు రావాలని ఆయన సూచించారు. ట్రంప్ విజ్ఞప్తిపై స్పందించిన

- మిగతా 2లో

## పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైసీపీ విమర్శలు దుర్మార్గం



- అమరావతిలో పొట్టిశ్రీరాములు విగ్రహంపై వైసీపీ విమర్శలను ఖండించిన మంత్రి నిమ్మల
- జగన్ ఐదేళ్ల పాలనలో ఆర్యవైశ్యులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపణ
- లూటీలకు అలవాటుపడిన వైసీపీ నేతలకు త్యాగాల విలువ తెలియడం లేదని కామెంట్
- రూ.14 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని జగన్ నాశనం చేశారని విమర్శ
- వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొచ్చామని వ్యాఖ్య

- మిగతా 2లో



## హైదరాబాద్‌లో వర్షం.. ఒక్కసారిగా మారిపోయిన వాతావరణం

- ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం
- మాదాపూర్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్ సహా పలు ప్రాంతాల్లో వర్షం
- నగరంలో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్

- మిగతా 2లో

## గుండెపోటు కథ ఆమె సృష్టే..

### వివేకా కేసులో సునీతపై అవినాశ్ రెడ్డి సంచలన ఆరోపణలు

- వివేకా హత్య కేసులో సునీతపై ఎదురుదాడికి దిగిన అవినాశ్ రెడ్డి
- గుండెపోటు థియరీని సృష్టించిందే సునీత అని ఆరోపణ
- క్రైమ్ సీన్‌లో దొరికిన లేఖను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారని విమర్శ
- ఆస్తి తగాదాలు, డాక్యుమెంట్ల దొంగతనం కోణంలో విచారణ జరపాలని డిమాండ్
- చంద్రబాబుకు లబ్ధి చేకూర్చేందుకే కేసును సాగదీస్తున్నారని ఆక్షేపణ



పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, వివేకా కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబుపై వస్తున్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సునీత ప్రెస్ మీట్లు పెడుతున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసులో అసలు విచారించాల్సిన కీలక అంశాలను పక్కనపెట్టి, కేవలం రాజకీయ లబ్ధి కోసమే విచారణను తప్పుదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. సోమవారం

- మిగతా 2లో

## ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లిన ఇరాన్... అధ్యక్షుడు వాడే విమానం పేల్చివేత

- ఇరాన్ అగ్రనేతలు వాడే విమానాన్ని ధ్వంసం చేశామన్న ఇజ్రాయెల్
- టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఈ దాడి జరిగినట్లు ప్రకటన
- ఈ దాడితో ఇరాన్, దాని మిత్రపక్షాల మధ్య సమన్వయం దెబ్బతింటుందన్న ఐడీఎఫ్
- టెహ్రాన్, షిరాజ్, తబ్రిజ్ నగరాల్లోనూ దాడులు జరిపినట్లు వెల్లడి
- హార్ముజ్ జలసంధి విషయంలో సాయం చేయాలని నాటోపై ట్రంప్ ఒత్తిడి

పెన్ పవర్ డెస్క్:ఇరాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుప డింది. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ విమానాశ్ర యంలో ఇరాన్ అగ్ర నాయకత్వం ఉపయోగించే ఒక కీలక విమానాన్ని ధ్వంసం, పలు సైనిక స్థావరాలను చేసినట్లు సోమవారం ప్రకటించింది. ఈ దాడితో ఇరాన్, దాని మిత్రపక్షాల మధ్య సమన్వయం దెబ్బతింటుందని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) పేర్కొంది. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని పరిమితం చేయడమే లక్ష్యంగా ఈ దాడి జరిపినట్లు తెలిపింది.

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# లైన్ క్లియర్

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నారా లోకేశ్ ఒకరకంగా భావి నేతగా అవతరిస్తున్నారు. నారా లోకేశ్ విభిన్నశైలిని చూసిన వారికి ఎవరికైనా త్వరలోనే ఆయన కీలక పదవి అధిష్టించే అవకాశముందని అంచనా వేస్తారు. ఎవరైనా అధికారంలో ఉన్నప్పుడు సమస్యలను ఎత్తి చూపేవారిని శత్రువులుగా చూస్తారు. వైసీపీ హయంలో సమస్యలు చెప్పిన వాళ్లపై టీడీపీ ముద్ర వేసి వేధించారు. కానీ ఇక్కడ నారా లోకేశ్ మార్పు చూపిస్తున్నారు. సమస్యలను ప్రస్తావించడాన్ని ఓ సానుకూల విషయంగా చూసి వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కోణంలో మన్యంలో సమస్యలపై జాతీయ మీడియా కథనాలు వచ్చినా.. గుంటూరులో డ్రైనేజీ సమస్య గురించి ఓ మహిళ చెప్పినా... ఉద్దేశపూర్వకంగా చేశారని తెలిసినా.. మధ్యాహ్నభోజనం అంశంపై ఓ వీడియోలో విద్యార్థుల ఆగ్రహం గురించి తెలిసినా..ఆయన చాలా పాజిటివ్ గా స్పందించారు. సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు.

**వైఫల్యాలను ఎత్తి చూపినా...**

సాధారణంగా అధికారంలో ఉన్నవారు తమ వైఫల్యాలను ఎత్తిచూపే వారిని రాజకీయ శత్రువులుగా చూస్తుంటారు. కానీ, ఇప్పుడు నారా లోకేశ్ దానికి విభిన్నంగా వ్యవహరిస్తున్నారు.. తన వద్దకు వచ్చే విమర్శలను, సోషల్ మీడియాలో వచ్చే ఫిర్యాదులను ఆయన ఒక ఫీడ్‌బ్యాక్ గా స్వీకరిస్తున్నారు. సమస్య ఎక్కడ ఉన్నా, అది ఎవరు చెప్పినా.. దాని వెనుక రాజకీయం ఉందా లేదా అని చూడకుండా పరిష్కారం వైపే అడుగులు వేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా దేవునిచెరువు పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగ్గా లేదని విద్యార్థులు ఆహారాన్ని చెత్తబుట్టలో పోస్తున్న వీడియో వైరల్ అయ్యింది. దీనిపై లోకేష్ స్పందించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. సాధారణంగా ఇలాంటి ఘటనలు జరిగితే సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తారు, కానీ లోకేష్ మాత్రం నిస్సంకోచంగా క్షమాపణలు చెప్పారు. బిడ్డలకు నాణ్యమైన ఆహారం అందకపోవడం నా బాధ్యతారాహిత్యం అని పేర్కొంటూ వెంటనే సంబంధిత ఏజెన్సీని తొలగించి, హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేయించారు. ఒక మంత్రి స్థాయి వ్యక్తి బహిరంగంగా క్షమాపణలు చెప్పడం రాజకీయాల్లో అత్యంత అరుదైన విషయమని కూడా అంటున్నారు.

**కూటమి పార్టీల మధ్య...**

నారా లోకేశ్ విషయంలో కూటమి పార్టీల మధ్య కూడా భిన్నాభిప్రాయాలు ఏమీ లేనట్లే కనిపిస్తుంది. నారా లోకేశ్ పర్యవేక్షణలోనే పరిపాలన నడుస్తుందని మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలకు తెలుసు. కానీ వారు మాత్రం దానిని పాజిటివ్ గానే తీసుకుంటున్నారు. ఎటూ జరిగేది అదేనని, అత్యధిక స్థానాలతో అధికారంలో ఉన్న టీడీపీలో నాయకత్వ బాధ్యతను ఎవరికి అప్పగించాలన్నది ఆ పార్టీ నేతల ఇష్టమన్న అభిప్రాయానికి వచ్చేసినట్లు కనిపిస్తుంది. లోకేష్ అనుసరిస్తున్న ఈ సరికొత్త పంథాను జనసేన నాయకుడు, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కూడా మనస్ఫూర్తిగా ప్రశంసించారు. విమర్శలను స్వీకరించి, వాటిని పరిష్కరించే విషయంలో నారా లోకేశ్ చూపిస్తున్న పరిణతి రాజకీయాల్లో గొప్ప మార్పుకు సంకేతమని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద నారా లోకేశ్ అందరి అనుమతితోనే త్వరలోనే కీలక పదవి చేపట్టే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేకపోతున్నారు.

## పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి

- మొదటి పేజి తరువాయి

సజ్జల చెప్పారు. బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా సవరణ విషయంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

## హార్ముజ్‌ను రక్షించడానికి వస్తాం కానీ.. డొనాల్డ్ ట్రంప్‌కు చైనా షరతు

- మొదటి పేజి తరువాయి

చైనా ఒక షరతు విధించింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా దెబ్బతిన్న హార్ముజ్‌ను సురక్షితంగా ఉంచేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు తాము ముందుకు వస్తామని, కానీ అంతకంటే ముందు పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని అమెరికాకు చైనా షరతు విధించింది. ఈ ఘర్షణల వల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, శాంతి, ప్రపంచ స్థిరత్వం దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ, ఉద్రిక్తతలు మరింత పెరగకుండా చర్యలు తీసుకోవాలని అమెరికాకు సూచించారు. ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలమని పేర్కొన్నారు. ఈ నెల చివరలో ట్రంప్ బీజింగ్ పర్యటనపై అమెరికాతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. హార్ముజ్ ప్రాంతం మీదుగా అధిక ప్రయోజనాలు పొందుతున్న దేశం చైనాయేనని ట్రంప్ నిన్న వ్యాఖ్యానించారు. ఆ జలసంధిని రక్షించడానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. చైనా నుంచి వచ్చే సమాధానాన్ని బట్టి తన బీజింగ్ పర్యటనపై నిర్ణయం ఉంటుందని అన్నారు. కాగా, ట్రంప్ పిలుపును జపాన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా సహా పలు దేశాలు పట్టించుకోలేదు.

## బీహార్‌లో ఐదు రాజ్యసభ స్థానాలను క్లీన్ స్వీప్ చేసిన ఎన్డీయే

- మొదటి పేజి తరువాయి

చీఫ్ ఉపేంద్ర కుష్వాహా, బీజేపీ అభ్యర్థి శివేష్ రామ్ బరిలో నిలిచి విజయం సాధించారు. సోమవారం బిహార్ శాసనసభలో జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే పక్షాన 202 మంది ఎమ్మెల్యేలు ఓటు వేయగా, మహాగఠ్‌బంధన్ నుంచి కేవలం 37 మంది ఎమ్మెల్యేలు మాత్రమే పాల్గొన్నారు. మరోవైపు, ప్రతిపక్షాలకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ఓటింగ్‌కు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్‌కు చెందిన మనోజ్ బిస్వాస్, సురేంద్ర కుష్వాహా, మనోహర్ ప్రసాద్ సింగ్, ఆర్జేడీ ఎమ్మెల్యే ఫైసల్ రెహ్మాన్ ఓటింగ్‌లో పాల్గొనలేదు. తమ ముగ్గురు ఎమ్మెల్యేలను బీజేపీ అపహరించి గృహ నిర్బంధంలో పెట్టిందని బిహార్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్ రామ్ తీవ్ర ఆరోపణలు చేశారు. సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగా, మొదటి ప్రాధాన్యత ఓట్లతో నితీశ్ కుమార్, నితిన్ నబిన్, రామ్‌నాథ్ ఠాకూర్, ఉపేంద్ర కుష్వాహా గెలిచారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో శివేష్ రామ్ విజయం సాధించారు. మహాగఠ్‌బంధన్ అభ్యర్థి ఏ.డి. సింగ్‌కు 38 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ విజయంపై ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా స్పందిస్తూ.. సొంత ఎమ్మెల్యేలే ఓటు వేయని దుస్థితిలో ఆర్జేడీ, కాంగ్రెస్ ఉన్నాయని విమర్శించారు. ౦

## ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లిన ఇరాన్... అధ్యక్షుడు వాడే విమానం పేల్చివేత

- మొదటి పేజి తరువాయి

ఐడీఎఫ్ ప్రకటన ప్రకారం, ధ్వంసమైన విమానం ఎయిర్‌బస్ ఏ340. దీనిని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, గతంలో సుప్రీం లీడర్ అలీ ఖమేనీ వంటి అగ్ర నాయకులు దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల కోసం ఉపయోగించేవారు. టెహ్రాన్‌లోని ఈ విమానాశ్రయంలో దేశీయ విమానాలతో పాటు ఇరాన్ వైమానిక దళానికి చెందిన సైనిక స్థావరాలు కూడా ఉన్నాయి. ఇదే సమయంలో టెహ్రాన్, షిరాజ్, తబ్రిజ్ వంటి ఇతర నగరాల్లోని మౌలిక సదుపాయాలపై కూడా దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. మరోవైపు, హార్ముజ్ జలసంధిని తెరిచి ఉంచే విషయంలో అమెరికాకు మిత్రదేశాలు సాయం చేయకపోతే నాటో భవిష్యత్తు 'చాలా దారుణంగా' ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రకారం, ఆదివారం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. హార్ముజ్ జలసంధి ద్వారా యూరప్ దేశాలు ఎక్కువగా లబ్ధి పొందుతున్నాయని, కాబట్టి అక్కడి భద్రతకు వాళ్లు కూడా బాధ్యత వహించాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ విషయంలో అమెరికా గతంలో యూరప్‌కు సాయం చేసిందని, ఇప్పుడు వారు తమకు సాయం చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన వాదించారు.

# జిల్లాలో జోరుగా సాగుతున్న నకిలీ వస్తువులు విక్రయాలు

- మొదటి పేజి తరువాయి

మార్కెట్లలో అధికంగా చలామణి అవుతున్నాయి. ఇవి ప్రముఖ కంపెనీలుకి చెందిన వాటిలానే పోలికలుతో ఏమాత్రం నకిలీ అనేది పోల్చుకోకుండా వీటిని తయారు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారు నకిలీ కేటుగాళ్ళు. ఈ నకిలీ వస్తువులు డిటర్జెంటు, కాఫీ, టీ పొడర్లకే కాకుండా ఆహార పదార్థాలకు కూడా నకిలీ వస్తువుల అమ్మకాలు జరుపుతూ ప్రజల ఆరోగ్యంతో చలగాటం ఆడుతున్నారు. ఈ నకిలీ వస్తువులు జిల్లాలోని పార్వతీపురం, పాలకొండ, సాలూరు వంటి నగరాలతో పాటు గిరిశిఖర గ్రామాలలో అధికంగా జరుగుతుంది. అయితే జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం వలన ఇలాంటి ఉత్పత్తులు అమ్మకాలు జరుపుతున్నారన్నది సర్వత్రా వినబడుతుంది. నకిలీ వస్తువులకు తోడు ఒడిషా వస్తువుల అమ్మకాలు జిల్లాలో జోరుగా జరుగుతున్నాయి. పార్వతీపురం మన్యం జిల్లాకి ఒరిస్సా రాష్ట్రం పక్కనే ఉండటంతో ఒరిస్సాలో నిత్యావసర వస్తువుల ధరలు తక్కువగా ఉండడం వల్ల ఒరిస్సాలో అమ్మవలసిన గోధుమ పిండి, డిటర్జెంటు పౌడర్, సబ్బులు ఇటువంటి చాలా వస్తువులు జిల్లాలో అమ్మకాలు జరుగుతున్నాయి. పక్క రాష్ట్రం వస్తువులు జిల్లాలో అమ్మకం జరపడం వలన రాష్ట్ర ఆదాయానికి తీవ్రంగా గండి కొడుతున్నారు నకిలీ కేటుగాళ్ళు. ఉదాహరణకు ఐటీసీ కంపెనీకి చెందిన ఆశీర్వాద్ గోధుమ పిండి ధర ఆంధ్రాలో ధర 73 ఉండగా అదే గోధుమ పిండి ధర ఒరిస్సాలో 56గా ఉంది. హిందూస్తాన్ కంపెనీకి చెందిన సర్ఫ్‌ఎక్సెల్ పౌడర్ ఆంధ్రలో ధర 85 ఉండగా అదే వస్తువు ఒరిస్సాలో ధర 65గా ఉంది. ఇవేకాక సబ్బులు, సాల్ట్ ఇకా అనేక రకాల నిత్యవసర వస్తువులు ధరలు ఆంధ్రాకి ఒడిషాకి ధరలలో



వ్యత్యాసం ఉండడంతో ఒరిస్సా ఉత్పత్తులని ఆంధ్రాలోకి అక్రమంగా తీసుకొచ్చి అమ్మకాలు జరుపుతున్నారు. దీంతో రాష్ట్ర ఆదాయనికి గండి కొడుతూ తమ జోబులు నింపుకుంటున్నారు నకిలీ మాఫియా.. ఇప్పటికైనా జిల్లా విజిలెన్స్ అధికారులు నిద్ర మత్తు వీడి నకిలీ వస్తువులపై దాడులు చేస్తేగాని ఈ నకిలీ మాఫీయా ఆగడాలకు ముగింపు ఉండదు..

## రామాయపట్నం నుంచి కడపకు రైల్వే లైన్.. కేంద్రం ఓకే చెప్పిందన్న సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలకమైన ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై సచివాలయంలో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులలో కార్గో కార్యకలాపాలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఈ మూడు పోర్టుల ద్వారా పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటకల నుంచి సరుకు రవాణా జరిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) రిఫైనరీ ఏర్పాటు తర్వాత రామాయపట్నం పోర్టు ఒక ప్రధాన కంటైనర్, బల్క్ కార్గో కేంద్రంగా మారుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. రామాయపట్నం నుంచి కడప స్టీల్ ప్లాంట్ వరకు ప్రత్యేక రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపిందని ఆయన వెల్లడించారు.

పోర్టులకు సమీపంలో పోర్టు టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయడం ద్వారా వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతాయని, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి కూడా అపార అవకాశాలు ఉన్నాయని సీఎం దిశానిర్దేశం చేశారు. రెండో దశలో చేపడుతున్న బుడిగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా చూడటమే లక్ష్యమని, తద్వారా ఏపీ ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా మారుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణంతో అక్కడి ఓడరేవులు ఇబ్బందుల్లో ఉన్నాయని, ఈ తరుణంలో భారత్‌లోని తూర్పు తీర పోర్టులే సురక్షితమన్న భావన బలపడుతోందని సీఎం అన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, ఏపీ పోర్టులను కార్గో రవాణాలో గేమ్ ఛేంజర్‌గా మార్చాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఏపీ మారిటైమ్ బోర్డు సీఈఓ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏమిటీ అర్ధరాత్రి బదిలీలు...?

పశ్చిమ బెంగాల్‌లో కీలక ఉన్నతాధికారులను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) బదిలీ చేయడంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అర్ధరాత్రి వేళ ఈ బదిలీలు చేపట్టడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కనుసన్నల్లోనే ఈసీ పనిచేస్తోందని, ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని ఆరోపించారు. సోమవారం అర్ధరాత్రి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నందిని చక్రవర్తి, హోం సెక్రటరీ జేపీ మీనాలతో పాటు డీజీపీ, కోల్‌కతా పోలీస్ కమిషనర్‌ను ఈసీ బదిలీ చేసింది. దీనిపై మమత ఘాటుగా స్పందించారు. "అర్ధరాత్రి ఒంటి గంటకు నాకు మెసేజ్ వచ్చింది. ఇలాంటి చర్యలు ఎప్పుడైనా చూశారా? చీఫ్ సెక్రటరీ ఒక బెంగాలీ మహిళ. ఆమెను తొలగించారు. వీళ్లు బెంగాలీలకు, మహిళలకు వ్యతిరేకులు" అంటూ కేంద్రంపై మండిపడ్డారు. గతంలో అధికారుల బదిలీకి ముందు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముగ్గురి పేర్లతో జాబితాను ఈసీ కోరేదని, కానీ ఈసారి ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని మమత ఆరోపించారు. "ఇదేమైనా ఢిల్లీ లడ్డూ అనుకుంటున్నారా? ఇది వాళ్ల జాగీరా?" అని ప్రశ్నించారు. డీజీపీగా ఉన్న పీయూష్ పాండే బెంగాలీ కాదని, ఆయనను కూడా తొలగించారని గుర్తు చేశారు. బీజేపీకి

అనుకూలంగా పనిచేసే వారిని మాత్రమే ఎంపిక చేసుకుంటున్నారని విమర్శించారు. వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ కోల్‌కతాలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. "మీరు అన్నీ మార్చండి.. అయినా సరే బెంగాల్‌లో ప్రభుత్వం మారదు. ఇది నా మాట" అని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి శశి పంజా ఇంటిపై దాడి జరిగినట్లే, తన నివాసంపై కూడా దాడి చేసే అవకాశం ఉందని మమత ఆందోళన వ్యక్తం చేశారు. "ధైర్యం ఉంటే వచ్చి దాడి చేయండి. మేం ఎదుర్కొంటాం" అని సవాల్ విసిరారు. అదే సమయంలో, ప్రజలు సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే చర్యలకు లొంగవద్దని సూచించారు.

## పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైసీపీ విమర్శలు దుర్మార్గం

అమరావతిలో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహంపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు దుర్మార్గమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. భవిష్యత్ తరాలకు పొట్టిశ్రీరాము లు త్యాగనిరతి స్ఫూర్తిగా నిలవాలనే లక్ష్యంతో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, ఇది ఎన్నికల హామీని నిలబెట్టుకోవడమేనని స్పష్టం చేశారు. దోపిడీ, లూటీలకు అలవాటుపడిన వైసీపీ నేతలకు త్యాగాల విలువ తెలియడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఆర్యవైశ్యులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. ఎవరికీ సాయం చేయకూడదనే డీఎన్ఏ జగన్‌ది కాబట్టే, కన్నతల్లిని, చెల్లిని కూడా మోసం చేశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం రూ. 14 లక్షల కోట్లు అడ్డగోలుగా అప్పు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని మంత్రి విమర్శించారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని తాము అధికారంలోకి వచ్చాక ఐసీయూలోకి తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్రంలో సౌకర్యవంతమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారని నిమ్మల రామానాయుడు వివరించారు.

## హైదరాబాద్‌లో వర్షం.. ఒక్కసారిగా మారిపోయిన వాతావరణం

హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా వాతావ రణం మారిపోయింది. సోమవారం సాయంత్రం భాగ్యనగరంలో భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో పలు ప్రాంతాలు జలమయమ య్యాయి. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం పడటంతో ఉద్యోగులు, వాహనదారులు ఇబ్బందిప డ్డారు. మాదాపూర్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. నగరంలో పలుచోట్ల రోడ్లపై నీరు మోకాళ్ల లోతుకు వచ్చింది. నగరంలో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీటిని తొలగించేందుకు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు రంగంలోకి దిగాయి.

## గుండెపోటు కథ ఆమె సృష్టే.. వివేకా కేసులో సునీతపై అవినాశ్ రెడ్డి సంచలన ఆరోపణలు

- మొదటి పేజి తరువాయి

ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ కేసుకు సంబంధించి అనేక కీలక విషయాలను, తన వాదనలను ప్రజల ముందుంచారు. వివేకా హత్య జరిగిన తర్వాత 'గుండెపోటు' అనే కథనాన్ని తెరపైకి తెచ్చిందే సునీత, ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, బాబాయ్ నర్రెడ్డి శివప్రకాశ్ రెడ్డి అని అవినాశ్ రెడ్డి ఆరోపించారు. 2019 మార్చి 16న సిట్ అధికారులకు ఇచ్చిన వాంగ్మూలంలో సునీత స్వయంగా గుండెపోటు అనే అనుమానాన్ని వ్యక్తం చేశారని గుర్తుచేశారు. తన తండ్రికి గతంలో స్టెంట్ వేశారని, ఆ కారణంగానే గుండెపోటుతో బాత్రూంలో పడి మరణించి ఉండొచ్చని ఆమె చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. దీనికి బలం చేకూరుస్తూ, బీజేపీ నేత ఆదినారాయణ రెడ్డికి కూడా శివప్రకాశ్ రెడ్డి ఫోన్ చేసి వివేకా గుండెపోటుతో చనిపోయారని చెప్పిన వీడియోను అవినాశ్ ప్రదర్శించారు. తానే గుండెపోటు కథ అల్లి, ఇప్పుడు ఆ నెపాన్ని తమపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. హత్య జరిగిన ప్రదేశంలో దొరికిన లేఖ అత్యంత కీలకమైన సాక్ష్యమని, ఆ విషయం తెలిసినా సునీత, ఆమె భర్త పోలీసులకు సమాచారం ఇవ్వలేదని అవినాశ్ ఆరోపించారు. పీఏ కృష్ణారెడ్డి ద్వారా లేఖ ఫొటోలు, డెడ్ బాడీ ఫొటోలు చూసినా, అది హత్య అని స్పష్టంగా తెలుస్తున్నా విషయాన్ని దాచిపెట్టడం సాక్ష్యాలను తారుమారు చేయడమేనని అన్నారు. 2020 జులై 28న సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో లేఖ గురించి తనకు తెలుసని అంగీకరించిన సునీత, సరిగ్గా నెల రోజుల తర్వాత ఆగస్టు 27న ఇచ్చిన మరో స్టేట్‌మెంట్‌లో తనకు ఏమీ గుర్తులేదని చెప్పడం విచారణను పక్కదారి పట్టించడమేనని విమర్శించారు. ఒకసారి ఇచ్చిన వాంగ్మూలాన్ని కప్పిపుచ్చుకోవడానికి సీబీఐ మరో వాంగ్మూలం తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కేసులో ఎన్నో కీలకమైన అంశాలు ఉన్నప్పటికీ, వాటిపై సునీత ఎందుకు తదుపరి విచారణ కోరడం లేదని అవినాశ్ నిలదీశారు. "నిందితుడు దస్తగిరి తన వాంగ్మూలంలో, హత్యకు ముందు వివేకాను డాక్యుమెంట్ల కోసం తీవ్రంగా కొట్టామని, వాటిని తీసుకున్నాకే చంపామని చెప్పాడు. ఆ కీలకమైన డాక్యుమెంట్లు ఏవి? వాటిని రికవరీ చేయాలని సునీత ఎందుకు అడగడం లేదు? వివేకా రెండో భార్య షమీం, ఆమె కుమారుడు షహన్‌షాకు ఆస్తులు చెందకుండా ఉండేందుకు ఈ హత్య జరిగి ఉండవచ్చన్న కోణంలో ఎందుకు విచారణ జరపడం లేదు? వివేకా తన ఆస్తులను వారికి ఇవ్వాలనుకున్న విషయం విచారణలో స్పష్టమైంది. దీనివల్ల నష్టపోయేది ఎవరు? ఆ దిశగా దర్యాప్తు జరపాలని ఎందుకు కోరడం లేదు? దస్తగిరి తన స్టేట్‌మెంట్‌లో వివేకాకు ఉన్న అక్రమ సంబంధాల గురించి ప్రస్తావించాడు. ఆ నేపథ్యంలో కూడా హత్య జరిగి ఉండొచ్చు కదా? ఆ కోణంలో విచారణ జరపాలని ఎందుకు అడగడం లేదు? హత్య జరిగిన రోజు రాత్రి వివేకా ఇంటి వద్ద ఉండే అటెండర్ పండింటి రాజశేఖర్‌ను, సునీత తల్లి సౌభాగ్యమ్మ, భర్త రాజశేఖర్ రెడ్డి బలవంతంగా కానిపాకం పంపించారు. ప్రతిరోజూ ఉండే అటెండర్‌ను ఆ ఒక్కరోజే ఎందుకు పంపించాల్సి వచ్చింది? ఇది అనుమానాస్పదం కాదా?" అని అవినాశ్ ప్రశ్నించారు. హత్యలో తానే ఉన్నానని అంగీకరించిన అప్రూవర్ దస్తగిరి బెయిల్‌ను రద్దు చేయాలని తాము కోర్టుకు వెళితే, సునీత వెంటనే ఇంప్లీడ్ పిటిషన్ వేసి, లూథ్రా వంటి సీనియర్ న్యాయవాదిని పెట్టి మరీ దస్తగిరి బెయిల్‌ను ఎందుకు కాపాడుతున్నారని అవినాశ్ ప్రశ్నించారు. ఇది వారి మధ్య ఉన్న కుమ్మక్కును బయటపెడుతోందన్నారు. ఢిల్లీలోని ఓ తెలుగు పెద్దమనిషి అండతో సీబీఐ డైరెక్టర్‌ను నియమించుకుని, చంద్రబాబుతో కలిసి సునీత ఈ కేసు విచారణను పూర్తిగా తమకు అనుకూలంగా మార్చుకున్నారని అవినాశ్ ఆరోపించారు. తాము చెప్పినట్టు వాంగ్మూలం ఇవ్వని సాక్షులను సీబీఐ విచారించలేదని, కేవలం ట్యూటర్ చేసిన సాక్షులతోనే స్టేట్‌మెంట్లు రికార్డు చేయించిందన్నారు. హిమకుంట్ల గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని, "అవినాశ్ రెడ్డి గుండెపోటు అని చెప్పాడని నువ్వు చెప్పాలి" అని సునీత, ఆమె భర్త ఒత్తిడి చేశారని, కానీ ఆ వ్యక్తి అబద్ధం చెప్పడానికి నిరాకరించారని వివరించారు.

రాబోయే ఎన్నికల వరకు ఈ కేసును రాజకీయంగా వాడుకోవాలనేది చంద్రబాబు, సునీతల ఉమ్మడి లక్ష్యమని అవినాశ్ రెడ్డి ఆరోపించారు. కేసు విచారణలో అనవసర పిటిషన్లు వేస్తూ ట్రయల్‌ను ఆలస్యం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడి దయ, చట్టం ముందు తాను నిర్దోషిగా నిరూపించుకుంటానని, నిజం ఏదో ఒక రోజు తప్పకుండా బయటకు వస్తుందని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.

# జగపతినగరంలో నూరు శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలి.



- జిల్లా పంచాయతీ అధికారి వి.వి.వి.ఎస్ లక్ష్మణ్ రావు ఆదేశం.

**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 16:** కిర్లంపూడి మండలం జగపతినగరం పంచాయతీ పరిధిలో ఇంటి పన్నులను రెండు రోజుల్లో నూరు శాతం వసూలు చేయాలని జిల్లా పరిషత్తు సీఈఓ,పూర్తి అదనపు భాద్యతల డి పి ఓ, వివివిఎస్ లక్ష్మణ్ రావు జగపతినగరం పంచాయతీ కార్యదర్శి ఎన్టీఆర్ రమేష్ బాబును, పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం జగపతినగరం గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పన్నులు వసూళ్లపై ఆరా తీశారు. జగపతినగరం పంచాయతీ పరిధిలో 33 శాతం కూడా ఇంటి పన్నులు వసూలు చేయకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో రెండు రోజుల్లో నూరు శాతం ఇంటి పనులు వసూలు చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. పన్నుల వసూళ్లలో అలసత్వం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఆయన వెంట డివిజనల్ పంచాయతీ అధికారిణి ఎం బాలామణి, ఎంపీడీఓ బాయిశెట్టి హరికృష్ణ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## పెన్ పవర్

కాకినాడ

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# కాకినాడలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి



**కాకినాడ, పెన్ పవర్,మార్చి 16:**పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి,కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు నివాళులు అర్పించారు.స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర అవతరణకు మూలపురుషుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు సోమవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ సీబీఎం స్కూల్ సెంటర్, ఫెలోషిప్ చర్చ్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో తన జీవితాన్నే అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు బాటలు వేసిన ఆయన త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని అన్నారు. ఆయన త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ కోరారు.ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు ప్రజలందరినీ ఏకం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన 125వ జయంతి ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాముల గౌరవార్థం 58 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించ నున్నారని చెప్పారు. అలాగే స్మృతి వనం ఏర్పాటుకు 6.80 ఎకరాల స్థలాన్ని కేటాయించి పనులు చేపట్టినట్లు వివరించారు.మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష, ఆయన చూపిన త్యాగం తెలుగు ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.శ్రీనివాసరావు,సెట్రాజ్ సీఈవో కాశీవిశ్వేశ్వరరావు,కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, ఎంహెచ్ఓ డా. పృధ్వీచరణ్, ది యంగ్ మన్ వైశ్య అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీడీవో ఏ.రాజు



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 16;** మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో ఏ.రాజు క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. పనుల పురోగతితో పాటు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు, కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సదుపాయాలు మెరుగుపడటం వల్ల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ధర్మాజీ, నిర్మాణ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యచంద్రులు ఉన్నంతకాలం వెలుగొందే మహోన్నతుడు పొట్టి శ్రీరాములు





**మండపేట.పెన్ పవర్.మార్చ్ 16 :**సూర్య చంద్రులు ఉన్నంతకాలం అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వెలుగొందుతూనే ఉంటుందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఉద్ఘాటించారు. ఆయన పోరాటాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మహోన్నతుడు పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం మండపేట పట్టణంలోని పెద్దకాలువ వంతెన వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాకచర్ల గుప్తా, మండపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కాళ్ళకూరి శ్రీనివాస్, 17వ వార్డు కౌన్సిలర్ కాళ్ళకూరి స్వరాజ్య భవానీలతో కలిసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం 200 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన చేసిన పోరాటాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధేయవాది, దేశభక్తుడు, కుల వివక్ష నిర్మూలనకు కృషి చేసిన సమతావాది పొట్టి శ్రీరాములు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, 3వ వార్డు కౌన్సిలర్ యరమాటి గంగరాజు, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాధం, బీజేపీ నాయకుడు కోన సత్యనారాయణ, టీడీపీ నాయకులు చాపల వీరబాబు, పెందుర్తి ప్రధీప్, కేశవరపు శ్రీనివాస్, చెన్నా రాంబాబు, కంచర్ల ప్రసాద్, కంచర్ల శ్రీను, నాళం కిట్టు, చెక్కా రాంబాబు, బలభద్రపు రాజు, కొవ్వాడ అప్పన్నబాబు, గానుగుల బుజ్జి, మాంద్రు పెదకాపు, గండి శేషగిరి, బోనగిరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు 13 మంది గైర్హాజరు

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 16 :** జగ్గంపేట మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని జగ్గంపేట ఎంఈఓ ఆర్.స్వామి తెలిపారు. జగ్గంపేట మండలంలో జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భాష్యం స్కూల్, శ్రీ చైతన్య, శ్రీ స్వామి వివేకానంద, కాట్రావులపల్లి హైస్కూల్లో జరిగిన మొదటిరోజు తెలుగు పరీక్షకు 1272 మంది విద్యార్థులకు గాను 1259 మంది విద్యార్థులు హాజరయ్యారు. 13 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. 144 సెక్షన్ నడుమ ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు జరిగాయన్నారు.

## ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం

- ఐదేళ్లలో మండపేటను అభివృద్ధి బాట పట్టించాం
- రూ.50 కోట్లతో పట్టణాభివృద్ధి
- పట్టణ ప్రజల ఆదరాభిమానాలు మరువలేను
- మున్సిపల్ చైర్‌పర్సన్ దుర్గారాణి



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 16 :** ఐదేళ్లపాటు పట్టణ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని మండపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి అన్నారు. మున్సిపాలిటీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సభ్యులందరితో కలిసి మండపేటను అభివృద్ధి బాట పట్టించామని చెప్పారు. రూ.50 కోట్లతో మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవకాశం ఇస్తే మహిళా రిజర్వేషన్ కోటాలో మండపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తనను రాజకీయాల్లోకి తీసుకువచ్చిన మాజీ ఉప ముఖ్యమంత్రి, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ చైర్మన్ వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరిలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. వైసీపీ పాలనలో మూడేళ్లు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం దక్కిందని చెప్పారు. అలాగే ఏడాదిన్నర కూటమి ప్రభుత్వం కాలంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు వద్ద నుంచి అనేక విషయాలు నేర్చుకున్నానన్నారు. మహిళలకు శాసనసభలో 50 శాతం రిజర్వేషన్ అమలులోకి వస్తే పార్టీ అధినేత జగన్ ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. అయితే తాను ఎప్పుడూ పదవుల కోసం ప్రయత్నాలు చేయలేదని, వైసీపీ ఇన్‌చార్జ్ పోస్టుల కోసం కూడా ప్రయత్నించబోనని స్పష్టం చేశారు. ప్రాణం ఉన్నంతవరకు వైసీపీలోనే కొనసాగుతానని, నరనరాల్లో వైసీపీ రక్తం ప్రవహిస్తోందని పేర్కొన్నారు. ఎప్పటికీ జగన్ పక్షానే నిలబడతానని తెలిపారు. తన ఐదేళ్ల పాలనలో ప్రజల నుంచి లభించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 35 ఏళ్లుగా టీడీపీ ఆధీనంలో ఉన్న మండపేట పురపాలక సంఘాన్ని వైసీపీ కైవసం చేసుకోవడం గర్వకారణమని చెప్పారు.

తాను బాధ్యతలు చేపట్టే సమయానికి మున్సిపాలిటీ ఖజానాలో రూ.21 కోట్ల నిల్వ ఉండగా ప్రస్తుతం రూ.19 కోట్లు ఉన్నాయని తెలిపారు. తన హయాంలో సుమారు రూ.50 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. పెద్ద కాలువ వద్ద ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి రూ.1.50 కోట్లు కేటాయించామని చెప్పారు. పట్టణంలోని కమ్యూనిటీ హాళ్లకు కోట్లాది రూపాయలు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి ప్రారంభించామని తెలిపారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కంపోస్ట్ యార్డ్ సమస్యను పరిష్కరించేందుకు స్థల సేకరణ చేసి డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని వివరించారు.






# అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





పెదపళ్ళలో యువ నేత బండారు సంజీవ్

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 16;**అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం యువనాయకులు బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు.మండలంలోని పెదపళ్ళలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రైతన్నా మీకోసం కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో భాగంగా కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేలను మూడు దఫాలుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రైతులకు మద్దతుగా అనేక అంశాల్లో ప్రభుత్వం చేదోడు అందిస్తుందన్నారు. నీటి భద్రత కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రాజెక్టులను నిర్మిస్తూ రైతన్నల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతులు అమ్ముకున్న ధాన్యానికి 24 గంటల్లోనే నగదు చెల్లిస్తుందని తెలిపారు. అగ్రిటెక్ లో భాగంగా ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్లు మొదలైనవి సబ్సిడీపై అందిస్తుందన్నారు. రైతులకు ఉన్న ఇబ్బందులను యాప్ ద్వారా నివేదిస్తే వెంటనే ఆ ఇబ్బందులు తొలగించేలా పనిచేస్తుందన్నారు. డిమాండ్ ఆధారిత పంటల మీద ప్రభుత్వం అవగాహన కల్పిస్తుందని రైతులు వాటిపై దృష్టి పెట్టాలని కోరారు. పుంత రోడ్ల అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని, మన జిల్లాలో వాటిని ఏర్పాటు చేయాలని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సిహెచ్.కె.వి.చౌదరి, ఏవో బి.మీనా, మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి,వంటిపల్లి సతీష్ కుమార్, వక్కపట్ల లక్ష్మణరావు,కేతా రాంబాబు,కోన శ్రీనివాస్,భావన శ్రీనివాస్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం స్ఫూర్తిదాయకం

- జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 16:**ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన మహనీయుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 58 రోజుల పాటు సుదీర్ఘ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికిన పొట్టి శ్రీరాములు దేశభక్తి, త్యాగం వెలకట్టలేనివని కొనియాడారు.


ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు పలువురు ఉన్నతాధి కారులు పాల్గొని నివాళు లర్పించారు. ?జిల్లా అడిషనల్ ఎస్పీ ఏ.వి.ఆర్.పి.బి. ప్రసాద్ ,
ఏఆర్ డిఎస్పీ సుబ్బరాజు , ఎస్బీ సీఐ పుల్లారావు ,ఏఆర్ ఆర్ఐ బ్రహ్మానందం ,
ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ మహనీయు నికి అంజలి ఘటించారు.

## కలెక్టర్ మహేష్ కుమార్ సేవలు అభినందనీయం



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 16:**ఇటీవల విజయవాడలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ స్థాపించి విదేశాలకు వెళ్ళే ప్రజలు ఇబ్బందులు పడకుండా సమన్వయం చేస్తూ అక్కడికి వెళ్లి ఇబ్బందులు పడుతున్న వారిని సురక్షితంగా వెనక్కి తీసుకు వస్తున్న జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకించి అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్లు అందరూ కలెక్టర్ మహేష్ కుమార్ ను ఆదర్శంగా తీసుకోవాలంటూ సూచించి ప్రశంసించిన సందర్భంగా జిల్లా ఉద్యోగ సంఘాలు సోమవారం జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు, అమరావతి జేఏసీ చైర్మన్ వి ఎస్ దివాకర్
,సర్వే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సాయిబాబు, వీఆర్వో అసోసియేషన్ నాయకులు గణేష్ , వినోద్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కే సత్తిబాబు తదితర ఉద్యోగ సంఘాలు కలిసి అభినందించినారు.

## ఒకేసారి 4 ఉద్యోగాలకు ఎంపికైన రమ స్నేహిత...



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 16:** ఈనెల మార్చి మొదటి వారంలో వెలువడిన బ్యాంకు ఉద్యోగాల ఫలితాల్లో 4 బ్యాంకు ఉద్యోగాలకు ఒక మహిళ అర్హత సాధించింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన నాత్ర సుబ్రహ్మణ్యం, అన్నపూర్ణ విశాలి దంపతుల రెండవ సంతానం నాత్ర రమ స్నేహిత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, గ్రామీణ బ్యాంల్లో క్లర్క్ , గ్రామీణ బ్యాంక్ స్కేల్ 1 ఆఫీసర్ గా ఉద్యోగాలకు అర్హత సాధించింది. తండ్రి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లో డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. తల్లి గృహిణిగా బాధ్యతలు. సోదరుడు సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా స్థిరపడ్డాడు. రమ స్నేహిత విద్యాభ్యాసం 10వ తరగతి వరకు అమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదవడం విశేషం. ఇంటర్ శ్రీ చైతన్య , ఇంజనీరింగ్ బీవీసీలో విద్యను అభ్యసించారు. ఇంజనీరింగ్ పూర్తి చేసి సాఫ్ట్వేర్ ఉద్యోగానికి ఎంపికైన వెళ్లకుండా బ్యాంకు కొలువులో ఉద్యోగం సాధించాలన్న పట్టుదలతో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యారు. ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా రమ స్నేహితను కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**గండేపల్లి, పెన్ పవర్,మార్చి,16:**గండేపల్లి మండలం 16వ నెంబర్ జాతీయ రహదారి ఆదిత్య హాస్పిటల్ ఎదురుగా ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో బొడ్డు లక్ష్మి కుమారి (53) అనే మహిళ మృతి చెందినట్లు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జెడ్, రాగంపేట గ్రామానికి చెందిన బొడ్డు లక్ష్మి కుమారి ఆదిత్య ఆసుపత్రి ఎదురుగా రోడ్డు దాటుతుండగా రాజమండ్రి వైపు నుండి విశాఖపట్నం వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ స్పీడుగా జాగ్రత్తగా నడిపి ఆమెను బలంగా కుదరడం వలన మనకు బలమైన గాయం తగిలి బొడ్డు లక్ష్మి కుమారి మృతి చెందినట్లు ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ నాగ బాబు తెలియజేశారు.

# సుందర నగరంగా అమలాపురం

- విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభించిన
- ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 16:**వడ్డిగూడెంలో విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు
నియోజకవర్గంలో మరో 3 కొత్త సబ్ స్టేషన్లు, ఒక 130 ఖౕ గ్రిడ్ ఏర్పాటుకు ముమ్మర కసరత్తు,
అమలాపురం పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, రాబోయే మూడేళ్లలో అమలాపురాన్ని రాజమండ్రి, కాకినాడ నగరాలకు ధీటుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అన్నారు. పట్టణంలోని వడ్డేగూడెం ప్రాంతంలో నూతనంగా నిర్మించిన ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏపిఈపిడిసిఎల్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ అభివృద్ధి పథంలో అమలాపురం గతంలో స్వర్గీయ మెట్ల సత్యనారాయణ రావు అమలాపురం అభివృద్ధికి వేసిన పునాదులను ఆదర్శంగా తీసుకుని తాను పనిచేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, అందులో భాగంగానే శ్రీరాంపురం, సూర్యానగర్, వడ్డేగూడెం ప్రాంతాల విద్యుత్ అవసరాల కోసం సుమారు రూ. 80 లక్షల విలువైన విలువైన స్థలాన్ని కేటాయించి, యుద్ధప్రాతిపదికన ఈ సబ్ స్టేషన్‌ను నిర్మించినట్లు చెప్పారు.
మరో 4 విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ని కలిసి నియోజకవర్గ అవసరాలను వివరించానని ఎమ్మెల్యే అన్నారు. అల్లవరం మండలం (తూర్పులంక), అమలాపురం రూరల్ (వంచింతలపూడి), ఉప్పలగుప్తం మండలం (ఎన్ కొత్తపల్లి - ఎస్.యానాం గ్రామల మధ్య) మూడు కొత్త సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని ఉప్పలగుప్తం మండలంలో 130 కేవీ భారీ విద్యుత్ ఉపకేంద్రాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశానని, దీనికోసం 4 ఎకరాల స్థలాన్ని సేకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మౌలిక సదుపాయాల విప్లవం పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఇప్పటికే రెండు బ్రిడ్జిలు పూర్తి చేశామని, త్వరలోనే కాలువలపై 6 కొత్త బ్రిడ్జిలకు శంకుస్థాపన చేయబోతున్నామని వెల్లడించారు. రైతాంగానికి సాగునీటి ఇబ్బందులు లేకుండా, ముంపు సమస్య తలెత్తకుండా ఆక్రమణల తొలగింపుకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఎస్ఈ, డిఈ, ఏడిఈలు కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోనసీమ రైల్వే పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి...



- కోనసీమ అభివృద్ధి కి రైల్వే ముఖ్యం
- పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన
- ఎంపీ హరీష్ బాలయోగి

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 16:**లోక్‌సభలో రైల్వే డిమాండ్స్ పై జరిగిన చర్చలో అమలాపురం ఎంపీ జి. ఎం. హరీష్ బాలయోగి మాట్లాడారు. ఈ సందర్భంగా కోటిపల్లి--నర్సాపురం రైల్వే లైన్ పై ప్రత్యేక శ్రద్ధ చూడాలని కోరారు.అలాగే ఆంధ్రప్రదేశ్‌కు లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ప్రస్తావన
2026--27 సంవత్సరానికి రైల్వే మంత్రిత్వ శాఖకు సంబంధించిన గ్రాంట్లపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా ఎంపీ హరీష్ రైల్వే కనెక్టివిటీ బలోపేతం దేశ ఆర్థిక వృద్ధి మరియు ప్రాంతీయ అభివృద్ధికి ఎంత ముఖ్యమో ప్రస్తావించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కోటిపల్లి--నర్సాపురం రైల్వే లైన్ ప్రాజెక్ట్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.
ఈ ఏడాది రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన ?10,134 కోట్లను ఆయన స్వాగతించారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని కొనసాగించడానికి మెరుగైన రైల్వే కనెక్టివిటీ ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం, కృష్ణపట్నం, గంగవరం, కాకినాడ వంటి ప్రధాన పోర్టులతో పాటు దీర్ఘమైన తీరరేఖ కలిగిన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో ప్రధాన లాజిస్టిక్స్, ఎగుమతుల కేంద్రంగా ఎదగడానికి గొప్ప అవకాశాలు ఉన్నాయన్నారు. పోర్టులు, పారిశ్రామిక ప్రాంతాలు మరియు అంతర్గత జిల్లాల మధ్య రైల్వే సరుకు రవాణా కనెక్టివిటీ బలోపేతం చేయడం వలన వాణిజ్యం, ఆర్థిక కార్యకలాపాలు గణనీయంగా పెరుగుతాయని ఆయన అన్నారు.
లాస్ట్ మైల్ రైల్వే కనెక్టివిటీ ప్రాధాన్యతను వివరించిన ఆయన, ఆంధ్రప్రదేశ్‌లో ఆమోదం పొందిన పలు రైల్వే ప్రాజెక్టులు --- విజయవాడ--గూడూరు, భద్రాచలం--కొవ్వూరు, కర్నూలు--నంద్యాల, గుంతకల్--గుంటూరు వంటి మార్గాలు --- ఇప్పటికీ పూర్తి కాలేదని, ఇవి కనెక్టివిటీ లోటును తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.
ప్రత్యేకంగా కోటిపల్లి--నర్సాపురం రైల్వే లైన్ గురించి మాట్లాడుతూ, ఇది కొనసీమ ప్రాంత ప్రజల దీర్ఘకాల ఆకాంక్ష అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే వ్యవసాయ ఉత్పత్తులు, చేపల ఉత్పత్తులు, పర్యాటకం మరియు స్థానిక పరిశ్రమలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని, అలాగే కొనసీమ ప్రాంతం దేశవ్యాప్తంగా ఉన్న మార్కెట్లతో మరింత సమర్థవంతంగా అనుసంధానమవుతుందని ఆయన తెలిపారు.
ఈ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయడానికి కట్టుదిట్టమైన పర్యవేక్షణ వ్యవస్థలను అమలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పబ్లిక్--ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పిపిపి) విధానంలో రైల్వే స్టేషన్ల ఆధునికీకరణను మరింత విస్తరించాలని సూచించారు. ఇటీవలి కాలంలో స్టేషన్ పునర్నిర్మాణ ప్రాజెక్టులు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను కూడా పెంచుతున్నాయని ఆయన చెప్పారు. చివరగా, భారతీయ రైల్వేలు దేశ సమగ్రత మరియు ఆర్థికాభివృద్ధికి ఎప్పటినుంచో శక్తివంతమైన శక్తిగా నిలిచాయని ఆయన అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం మరియు లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయడం ద్వారా రైల్వే అభివృద్ధి ఫలితాలు ఆంధ్రప్రదేశ్ వంటి తీరప్రాంతాలు మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా పూర్తిగా అందుతాయని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**ఆత్రేయపురం, పెన్ పవర్ మార్చి 16:**అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం చేసిన నిరాహార దీక్ష, త్యాగం చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఆయన త్యాగ ఫలితంగానే తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు.
కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె. రమేష్ బాబు, మండల విద్యాశాఖాధికారి పి.వి. ప్రసాదరావు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామ స్వరూప్, పంచాయితీ కార్యదర్శి కె. యశ్వంత్ కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతికి ప్రతీకగా ఇఫ్తార్ విందు





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 16:**పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందు నిర్వహించారు. స్థానిక మ్యాజిక్ హౌస్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద వలియా ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో హిందూ, క్రైస్తవ, ముస్లిం సోదరులు పాల్గొని మత సామరస్యాన్ని చాటారు. అనంతరం రావులపాలెం ఆర్కే టిఫిన్స్ ఆధ్వర్యంలో ముస్లిం సోదర సోదరీమణులకు కోనసీమ ప్రత్యేక వంటకాలతో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు డాక్టర్ మోహిత్, సీత, శ్రీకాంత్, తేజశ్రీ, శ్యామ్, అన్నపూర్ణ, రుషిత్, జాన్వికలు, ముస్లిం మత పెద్దలు వలియా, గౌస్, ఆదామ్ తదితరులు పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఆర్కే టిఫిన్స్ అధినేతలు విక్టరీ వెంకట్ రెడ్డి, సత్య మధులకు ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.

# రామచంద్రపురంలో అభివృద్ధి జోరు



రూ.26.10 లక్షల పనులకు శ్రీకారం

**రామచంద్రపురం, పెన్ పవర్, మార్చి 16:**రామచంద్రపురం పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం తెలిపారు. పట్టణంలోని పలు వార్డుల్లో మొత్తం రూ.26.10 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్. రాజు కూటమి పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు.స్థానిక 24వ వార్డులో రూ.14.30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును వాసంశెట్టి సత్యం అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం 8వ వార్డులో రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన పైపులైన్ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే 10వ వార్డులో రూ.6.80 లక్షల వ్యయంతో నిర్మించనున్న రహదారికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణం, నియోజకవర్గంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమపాళ్లలో అమలు చేస్తున్నారని తెలిపారు. అనతి కాలంలోనే నియోజకవర్గానికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.220 కోట్లకు పైగా నిధులు రప్పించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ప్రభుత్వ పరంగా మాత్రమే కాకుండా వ్యక్తిగతంగా కూడా మంత్రి సుభాష్ పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు.పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.రాజు,డి.శ్రీకాంత్,ఏఈలు, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షుడు చందమామ వాసు, కార్యదర్శి కవల నానాజీ, ఎస్‌కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి కంచుమర్తి బాబురావు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


02

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

శుభాకాంక్షలు యాడ్స్

కేవలం

యాడ్ 300/-

'పోస్టుకార్డు సైజు'

'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి'

93948 55244

షరతులు వర్తిస్తాయి


## సౌత్ జోన్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఆదిత్య విద్యార్థి ఎంపిక



**కాకినాడ, పెన్ పవర్,మార్చి 16:**కాకినాడలోని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.మోహన్ తాతారావు సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు.గత నెలలో ఏలూరులోని సీఆర్ రెడ్డి కళాశాలలో నిర్వహించిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల హ్యాండ్‌బాల్ పోటీలలో మోహన్ తాతారావు చక్కటి ప్రతిభ కనబరిచారు. దీంతో ఆయన యూనివర్సిటీ జట్టులో స్థానం సంపాదించి ఈ నెల 17 నుండి 21వ తేదీ వరకు తమిళనాడులోని విఐటి విశ్వవిద్యాలయంలో జరగనున్న సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సౌత్ జోన్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి ఆలిండియా స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు.సౌత్ జోన్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన మోహన్ తాతారావును ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల కార్యదర్శి డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సత్య నారాయణతో పాటు అధ్యాపకులు ఎల్.ఎస్.వరప్రసాద్,ఎన్.కిరణ్ కుమార్, టి. తేజేశ్వరరావు అభినందించారు.

## మొదటిరోజు 10వ తరగతి పరీక్షలు ప్రశాంతం





**గండేపల్లి, పెన్ పవర్, మార్చి, 16:**మండలంలో మొదటి రోజు సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గండేపల్లి మండలంలో పదో తరగతి పరీక్ష కేంద్రాలను మూడు కేంద్రాలుగా నిర్ణయించి గండేపల్లి ప్రభుత్వ పాఠశాలల్లోనూ, రెండవది మల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలలోనూ, మూడవది తాళ్లూరు ప్రభుత్వ పాఠశాలలోనూ పదవ తరగతి పరీక్ష కేంద్రాలను నిర్వహించడం జరిగిందన్నారు. గండేపల్లి లో 161 మంది విద్యార్థులకు గాను 158 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా మల్లేపల్లి పరీక్ష కేంద్రంలో 177 మందికి 177 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. అలాగే తాళ్లూరు పరీక్ష కేంద్రంలో 184 మందికి 153 మంది విద్యార్థులు ఆకలయ్యారన్నారు. వీరికి ఏర్పాటు చేసిన అన్ని పరీక్షా కేంద్రాల్లో అవసరమైన ఫర్నిచర్, మరుగుదొడ్లు, త్రాగునీరు, వైద్య సదుపాయం వంటివి కల్పించడం జరిగిందన్నారు.

## మండలంలో రైతన్న మీకోసం వారోత్సవాలు





**గండేపల్లి, పెన్ పవర్,మార్చి,14:**మండలంలో సోమవారం నుండి రైతన్న మీకోసం వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు మండల వ్యవసాయాధికారి లక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 16 నుండి 18వ తేదీ వరకు మరియు 23వ తేదీ నుండి 25 వ తేదీ వరకు రైతన్న మీకోసం వారోత్సవాల నిర్వహిస్తున్నట్లు ఆమె ఆమె తెలిపారు. దానిలో భాగంగా సబ్సిడీపై వేల విత్తనాలు, పొలం పిలుస్తుంది, ప్రకృతి వ్యవసాయం, ధాన్యం కొనుగోలు, పంట సాగులో ఏఐ డిజిటల్ సేవలు, నీటి భద్రత డిమాండ్ ఆధారిక పంటలు అగ్రిటెక్ మొదలైన సేవలు గురించి ప్రతి రైతు కుటుంబానికి వెళ్లి వివరించడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు చే ఏపీ ఎయిమ్స్ యాప్ డౌన్లోడ్ చేయించి దాని యొక్క సేవలు వివరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ ప్రెసిడెంట్ పోతుల మోహన్రావు, గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు రామకృష్ణ, తదితరులు హాజరయ్యారన్నారు

## కాజులూరు మండలంలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు





576 మందిలో 573 మంది హాజరు -- ముగ్గురు గైర్హాజరు

**కాజులూరు, పెన్ పవర్,మార్చి 16:**కాకినాడ జిల్లా కాజులూరు మండలంలో సోమవారం నిర్వహించిన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. మండలంలోని కొయ్యేరు, కాజులూరు, గొల్లపాలెం ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ విషయాన్ని ఎంఈఓ--1 డేవిడ్, ఎంఈఓ--2 పి. జాన్ మీడియాకు తెలిపారు.మండలంలో మొత్తం 576 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 573 మంది పరీక్ష రాశారు. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. కాజులూరు పరీక్షా కేంద్రంలో 267 మందికి గాను 266 మంది హాజరయ్యారు. ఒకరు గైర్హాజరయ్యారు. కొయ్యేరు పరీక్షా కేంద్రంలో 138 మంది విద్యార్థులు ఉండగా అందరూ పరీక్షలకు హాజరై నూరు శాతం హాజరు నమోదైంది. గొల్లపాలెం పరీక్షా కేంద్రంలో 171 మంది విద్యార్థులకు గాను 169 మంది హాజరుకాగా ఇద్దరు గైర్హాజరయ్యారు. మూడు పరీక్షా కేంద్రాల్లోనూ తొలి రోజు నిర్వహించిన తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి ముందే కేంద్రాలకు చేరుకున్నారు.ఇదిలా ఉండగా గొల్లపాలెం పరీక్షా కేంద్రానికి రెండుసార్లు స్క్వాడ్ బృందం రావడంతో కొంతసేపు విద్యార్థులు ఆందోళనకు గురైనట్లు సమాచారం. తొలి రోజు ఎక్కడా మాల్ ప్రాక్టీస్ జరగలేదని ఎంఈవో తెలిపారు.పరీక్షా కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే కొందరు వ్యక్తులు తప్పుడు సమాచారం ఇచ్చిన కారణంగా స్క్వాడ్ అక్కడికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. అధికారులు పరిస్థితిని సమీక్షించి పరీక్షలు సజావుగా నిర్వహించారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో ముగిసిన "జెనరేటివ్ ఎ ఐ మరియు ప్రాంప్ట్ ఇంజినీరింగ్" పై ఐదు రోజుల వర్క్‌షాప్



**గండేపల్లి, పెన్ పవర్,మార్చి 16:**గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య యూనివర్సిటీలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఇ సి ఇ విభాగం ఆధ్వర్యంలో రెండవ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం "జెనరేటివ్ ఎ ఐ మరియు ప్రాంప్ట్ ఇంజినీరింగ్" అనే అంశంపై ఐదు రోజుల హ్యాండ్స్–ఆన్ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక రంగాల్లో ప్రాయోగిక అనుభవం పొందే మంచి అవకాశం లభించింది.వర్క్‌షాప్‌లో ముఖ్యంగా జెనరేటివ్ ఎ ఐ మరియు ప్రాంప్ట్ ఇంజనీరింగ్ పై ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ సెషన్లలో విద్యార్థులకు ఆధునిక కృత్రిమ మేధస్సు ఆధారిత సాధనాలు ఎలా పనిచేస్తాయి, వాటిని సమర్థవంతంగా ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే సరైన ప్రాంప్ట్‌లను రూపొందించడం ద్వారాఎ ఐ నుండి అవసరమైన సమాచారాన్ని లేదా ఫలితాలు ఎలా పొందాలి అనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రతినిధి డానియల్ ఎఫ్. విభాగాధిపతి డా. జి.శ్రీదేవి,డా. శిరిధర్, డా. జగత్ పతి రాయ్ గురు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవటంలో మార్చి 22న జోనల్ స్థాయి శరీర సౌష్టవ పోటీలు

- 9 జిల్లాల క్రీడాకారులు హాజరు
- భారీ నగదు బహుమతులు



**కాకినాడ పెన్ పవర్, మార్చి 16:**జోనల్ స్థాయిలో తొమ్మిది జిల్లాల క్రీడాకారులు పాల్గొనే శరీర సౌష్టవ పోటీలు ఈ నెల 22న ఆర్యవటం గ్రామంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలను ఇండియన్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అనుబంధ సంస్థ ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ మరియు గోల్డెన్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, చందాల ఆదినారాయణ ట్రస్ట్, దక్ష జిమ్, సాలిడ్ ఫిట్నెస్ సంయుక్తంగానిర్వహిస్తున్నారు.కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు.పోటీలకు సంబంధించిన బహుమతులను ఆదివారం ఉదయం 10 గంటలకు మీడియా ప్రతినిధుల సమక్షంలో చందాల ఆదినారాయణ మరియు గ్రామ పెద్దలు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో చందాల ఆది నారాయణ, తాడి మాచారెడ్డి (టిఎంఆర్), సనపాల ధనరాజు, కోట తబ్బాయి, కొల్లి హనుమంతు,బొడ్డు మల్లేశ్వర రావు కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, కాకినాడ జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సెక్రటరీ మొహిద్దీన్, రాయపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.పోటీలు మొత్తం పది విభాగాల్లో నిర్వహించబడతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రతి విభాగంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు వరుసగా రూ.3000, రూ.2000, రూ.1000 నగదుబహుమతులతో పాటు ట్రోఫీలు అందజేయనున్నారు.అలాగే ప్రతి విభాగంలో మొదటి స్థానంలో నిలిచిన క్రీడాకారులతో చాంపియన్ ఆఫ్ చాంపియన్స్ రౌండ్ నిర్వహించనున్నారు. ఇందులో మొదటి స్థానానికి రూ.40,000 నగదు బహుమతి మరియు ట్రోఫీ, రెండవ స్థానానికి రూ.20,000 నగదు బహుమతి మరియు ట్రోఫీ అందజేయనున్నారు.ఈ పోటీలకు ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జడ్జి కమిటీ మరియు డిసిప్లినరీ కమిటీ చైర్మన్ గల్లా శ్రీనివాస్, ట్రెజరర్ జగన్, టబ్బా సెక్రటరీ వాడపల్లి శ్రీనివాస్ రాజు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారు. అధికారులుగా అజయ్ రెడ్డి, ప్రకాష్, వెంకటేశ్వర రావు, పోలయ్య సేవలు అందించనున్నారు.ఆసక్తి గల క్రీడాకారులందరూ ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# గొల్లలగుంటలో రైతన్నా మీకోసం వారోత్సవాలు ప్రారంభం

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 16**: వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ, ప్రతి రైతుకు ఆర్థిక అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన పంచ సూత్రాలను రైతన్నా మీకోసం కార్యక్రమం ద్వారా రైతులకు చేరువ చేస్తున్నట్లు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తెలియజేశారు. జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామంలో సోమవారం జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏడి గరిమెళ్ల శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఎస్.నరసింహం, ఉద్యాన అధికారిణి శ్రీవల్లితో కలిసి గ్రామంలోని పలువురు రైతుల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను, రైతన్న మీకోసం కార్యక్రమం విశిష్టతను, ప్రభుత్వం రూపొందించిన పంచ సూత్రాల ప్రాముఖ్యతను స్వయంగా వివరించారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించడంతోపాటు స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.



## ఏలేశ్వరంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 16:** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ కార్యాలయం దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఉభయగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ గొల్లపూడి త్రిమూర్తులు,ఏలేశ్వరం మండలం ఆర్యవైశ్య అధ్యక్షుడు,సిహెచ్చి చైర్మన్ వాగు రాజేష్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు కౌన్సిలర్ అలమండ చలమయ్య, యువ నాయకులు బోదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి హాజరయ్యారు. ముందుగా విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రానికి చేసిన సేవలు మరుగులేనివని,58 రోజుల అమర నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని,తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి అని కొనియాడారు. అలాగే కూటమి ప్రభుత్వం అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పెనుగొండ ఊరు పేరును వాసవి పెనుగొండ గా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎండగుండి నాగబాబు,మామిడి లలిత, రుచి రమేష్,కోణాల వెంకటరమణ,రాయుడు చిన్న,ఆర్యవైశ్యులు వాగు గున్నంరాజు,మట్టే సుబ్బారావు,శరణ్య శ్రీను,ప్రగళ్లపాటి పెదబాబు,ఎల్లంపల్లి దత్తుడు,రాతికింద సతీష్,వి. కామేష్,ఏ శ్రీను,ఊర నానాజీ,వాగు బద్రిష్,పి. కామేష్,మణికంఠ,పి. సురేష్,వాగు రమేష్,నరసింహ,బలరాం,వినోద్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించాలి



**కొత్తపేట,పెన్ పవర్, మార్చి 16:** శెట్టిబలిజ జాతిపిత కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కొత్తపేట యువ శెట్టిబలిజ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కొత్తపేట ఆర్ఎస్ బీసీ కన్వెన్షన్ హాల్‌లో యువశెట్టిబలిజ సంఘం ఆత్మీయసమావేశం సంఘ అధ్యక్షుడు శీలం కొండబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఈ నెల 23న జరగనున్న దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శెట్టిబలిజ సమాజ అభ్యున్నతికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలు అపారమని,ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని నాయకులు పేర్కొన్నారు. సమాజంలో విద్య,ఐక్యత,సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఆయన కృషి చేశారని కొనియాడారు. ఇటీవల ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు,పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, పితాని సత్యనారాయణలకు సమావేశంలో పాల్గొన్న నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘఅధ్యక్షుడు శీలం కొండబాబు,గౌరవ అధ్యక్షులు యనమదల శ్రీనివాస్,బొక్కా ప్రసాద్, గౌరవ సలహాదారులు ముషిని వెంకటరమణ,ఉపాధ్యక్షుడు జోగి మురళీ,కార్యదర్శి రాయుడు కార్తీక్,కొత్తపేట బీసీ చైతన్య వేదిక అధ్యక్షుడు కడలి పార్థసారథి,కొత్తపేట మండల టీడీపీ కార్యదర్శి కడలి బీమా,మామిడి శెట్టి బాలాజీ, కముజు తాతాజీ,రాయుడు బాబీ,జోగి గని రాజు,కొప్పిశెట్టి శ్రీరామ్,కుడుపూడి నాగు,జె. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## యాక్సిడెంట్ల నివారణకు (రెడ్ స్పాట్) జంక్షన్లను గుర్తించిన పోలీస్ ఉన్నతాధికారులు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 16:** మండలంలోని జాతీయ రహదారిపై యాక్సిడెంట్లు నివారణకు రెడ్ స్పాట్ జంక్షన్లను ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు సమక్షంలో జిల్లా అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) ఎం జె వి భాస్కరరావు, డీఎస్పీ కే సత్యనారాయణ లు సోమవారం పరిశీలించారు.

ఏలేశ్వరం మండలం పేరవరం జంక్షన్, చిన్నింపేట జంక్షన్ వద్ద జాతీయ రహదారిని పరిశీలించారు. ఈ రెండు రహదారి ప్రాంతాలను సమస్యాత్మక ప్రాంతాలుగా పోలీసుల ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ జంక్షన్ల లో తరచూ జరుగుతున్న యాక్సిడెంట్లు నివారణకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు.

## జగ్గంపేటలో అంగరంగ వైభవంగా శ్రీ గంగమ్మ తల్లి గావు సంబరం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 13:** జగ్గంపేటలో వైభోగుల వారి ఆడపడుచు శ్రీ గంగమ్మ తల్లి గావు సంబరం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళల నైవేద్యాలతో యాదవుల సాంప్రదాయ కళలు తప్పిడి గుళ్ళు ఆట ద్వారా పలు గ్రామాల నుంచి హాజరైన కళాకారులు అత్యంత వైభవంగా అమ్మవారికి నీరాజనాలు పలికారు. జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, నియోజవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు తదితరులు సంబరానికి హాజరయ్యారు. వారికి పూలదండలతో ఆలయ కమిటీ పెద్దలు వైభోగుల, పెద్ద గొల్ల అప్పారావు, వైబోగుల నారాయణమూర్తి, వైభోగుల వీరపండు, వైభోగుల సత్తిబాబు, వైబోగుల గంగరాజు స్వాగతం పలికారు. 80 మేకపోతులను నైవేద్యంగా పెట్టి సుమారు 7వేల మందికి మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ వైభోగుల కొండబాబు యాదవ్, వైభోగుల శ్రీనివాస యాదవ్ జగ్గంపేట శ్రీకృష్ణ యాదవ్ సంఘం అధ్యక్షులు మొరుకుర్తి రాజు యాదవ్, వైభోగుల వీరపండు, వైభోగుల సతీష్, వైభోగుల వీరబాబు అధిక సంఖ్యలో యాదవ్ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం వారోత్సవంలో ఇంటింటికి కరపత్రాలు



**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 16:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతున్న మీకోసం కార్యక్రమం లో రైతులు అధిగుబడులు సాధించేందుకు రైతులకు వివరించేందుకు కార్యక్రమం చేపట్టిందనిముఖ్య అతిథిగా పాల్గొన్న పి గన్నవరం తెలుగుదేశం పార్టీ కో కన్వీనర్ దాసరి వి వి సత్యనారాయణ అన్నారు.

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ


ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ . ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం వారోత్సవ కార్యక్రమం మండలం పుల్లేటికుర్రు గ్రామంలో సోమవారం నిర్వహించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పబ్బినీడి రాంబాబు దొమ్మేటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం వారోత్సవ కార్యక్రమం పుల్లేటి కుర్రు గ్రామంలో ప్రతి రైతు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీచేసి వ్యవసాయంలో రైతులకు అధిక దిగుబడి వచ్చేలా ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు, బూత్ కన్వీనర్స్ చుట్టూరి హరికృష్ణ దైవపు నందయ్య. మర్రి రామకృష్ణ కోట మురళి, కొట్టుం శీను, అతికెల రామలింగేశ్వర రావు, బొక్క ధర్మారావు, కత్తుల వరాల బాబు, కత్తుల ఆనందరావు, ఉప్పలగుప్తం సురేష్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



**గండేపల్లి,పెన్ పవర్,మార్చి,16:** మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు125వ జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానిక ఎంపీపీ సిహెచ్, దొరబాబు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈయన వెంట ఎం రామకృష్ణ, ఎంపీడీవో హరికృష్ణ హత్య రెడ్డి, అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్, కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌కు సత్కారం శిల్పశాలను సందర్శించిన అవనిగడ్డ ఎమ్మెల్యే



**కొత్తపేట,పెన్ పవర్, మార్చి 16:** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కొత్తపేటలోని శిల్పశాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు ఆయనకు సత్కారం నిర్వహించారు. రాజమహేంద్రవరం బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం,విగ్రహ శిల్పి రాజకుమార్ ఉడయార్ ఆహ్వానం మేరకు మండలి బుద్ధ ప్రసాద్ కొత్తపేటకు వచ్చి శిల్పశాలను పరిశీలించారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు టిడిపి శ్రేణులు శిల్పశాలకు చేరుకుని మండలి బుద్ధ ప్రసాద్‌కు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఏఎంసీ వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు,గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు,ఉప సర్పంచ్ విల్ల మారుతి ప్రసాద్,రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దె ఆదినారాయణతో పాటు టిడిపి నాయకులు చోడపనీడి భాస్కరరావు,ముద్రగడ సుబ్బారావు,శీలం సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వజయంతి




**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 16:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో చరిత్ర విభాగం అధ్యాపకులు రాయుడు శ్రీను అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ప్రిన్సిపాల్ చెన్నారావు, ఆధ్యాపకులు, విద్యార్థులు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రిన్సిపాల్ చెన్నారావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు మరియు వారి గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ బాలరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతన్నా మీకోసం కార్యక్రమం



**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 16:** మాచవరం గ్రామము లో డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ పత్తి దత్తుడు రైతన్న మీకోసం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, పుడ్ ప్రోసెసింగ్ మొదలైన అంశములపై గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ పత్తి దత్తుడు స్వగృహము నందు రైతులందరికీ రైతన్నా మీకోసం కార్యక్రమం కోసం అవగాహన కల్పించి ఇంటి ఇంటి కీ వెళ్లి కరపత్రాలు అందిస్తూ.... ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన వివిధ పథకాలను రైతన్న మీకోసం లో భాగంగా వివిధ అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో లో మాచవరం సర్పంచ్ నాగాబాత్తుల శాంతకుమారి సుబ్బారావు, మండల వ్యవసాయఅధికారి కె. ధర్మప్రసాద్, రైతులు కొర్లపాటి రాజా, అరిగెల యేసు, మద్దాల బాబులు, పరసా సత్తిబాబు, వీరా నాగబాబు, పత్తి శివ, కొర్లపాటి చంటి, పరసా రాముడు, బొగడ సత్తిబాబు, అత్తిలి వెంకటేశ్వరరావు, బొగడ రాముడు, కంటంశెట్టి నాగబాబు, వి. చిన్న, పత్తి చంటి, ఏ ఇఓ పి.జబీజ్ విహెచ్ ఏ పి. సుధాకుమారి పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# వ్యవసాయ పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కలిగి ఉండాలి.





**-కిర్లంపూడి ఎంపీపీ తోట రవి.**

**కిర్లంపూడి,పెన్ పవర్,మార్చి 16:**వ్యవసాయ పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కలిగి ఉండాలని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ అన్నారు. కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా వ్యవసాయ పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ తోటరవి,తోట గాంధీ ముఖ్యఅతిధిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి,తోట గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, రైతులు ఆర్థిక స్థాయిలను శాశ్వతంగా మెరుగుపరచడానికి, వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ పంచ సూత్రాలను రూపొందించి, క్షేత్రస్థాయిలో చివరి లబ్ధిదారుని వరకు చేర్చాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పంచ సూత్రాలకు సంబంధించిన కరపత్రాలను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. భూపాలపట్నం గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు,భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గొల్లపల్లి సూరిబాబు, వ్యవసాయ పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కలిగి ఉండాలి.

-కిర్లంపూడి ఎంపీపీ తోట రవి.

కిర్లంపూడి,పెన్ పవర్,మార్చి 16:వ్యవసాయ పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కలిగి ఉండాలని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ అన్నారు. కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా వ్యవసాయ పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ తోటరవి,తోట గాంధీ ముఖ్యఅతిధిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి,తోట గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, రైతులు ఆర్థిక స్థాయిలను శాశ్వతంగా మెరుగుపరచడానికి, వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ పంచ సూత్రాలను రూపొందించి, క్షేత్రస్థాయిలో చివరి లబ్ధిదారుని వరకు చేర్చాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నారు. రైతు సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పంచ సూత్రాలకు సంబంధించిన కరపత్రాలను ఈ సందర్భంగా పంపిణీ చేశారు.భూపాలపట్నం గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు,భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ఆకుల సురేష్,అధిక సంఖ్యలో రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు



## రైతన్న మీకోసం వారోత్సవాలను ప్రారంభించిన ఎంపీపీ గొల్లపల్లి.




**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 16:** మండల పరిధి పెద్దనాపల్లి గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాలను ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దనాపల్లి గ్రామంలో ప్రతి రైతు ఇంటికి తిరుగుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్నటువంటి పథకాలు గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఏ.వి. రాజేష్ మాట్లాడుతూ రైతన్న మీకోసం వారోత్సవాలు యొక్క నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు లాంటి ముఖ్యమైన అంశాలతో కూడినటువంటి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సుంకర సత్తిబాబు , ప్రత్తిపాడు ఏఎంసి డైరెక్టర్ శెట్టి చిన్నా , శెట్టి సూరిబాబు, పెద్దనాపల్లి అగ్రికల్చర్ అసిస్టెంట్ కె.సాయి గణేష్ , రైతులు, ఎన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో ఏఓ జోకా అమృత ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం వారోత్సవాలు



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,మార్చి 16:**కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో మండల వ్యవసాయ శాఖాధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా మీకోసం వారోత్సవాల్లో భాగంగా వ్యవసాయ పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని ముఖ్యఅతిధులగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు,రైతులు ఆర్థిక స్థాయిలను శాశ్వతంగా మెరుగుపరచడానికి,వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ పంచ సూత్రాలను రూపొందించి,క్షేత్రస్థాయిలో చివరి లబ్ధిదారుని వరకు చేర్చాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నారన్నారు.రైతు సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.పంచ సూత్రాలకు సంబంధించిన కరపత్రాలను ఈ సందర్భంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు
మదిననే దొరబాబు,గోపిశెట్టి శ్రీను,యర్రాబత్తుల గోవిందు నాయుడు,రావూరి తాతాజీ, మదినే స్వామి,వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు

## త్యాగస్ఫూర్తికి నిలువెత్తు సాక్ష్యం అమరజీవి పొట్టి శ్రీరాములు



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 16;**మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే త్యాగ స్ఫూర్తికి నిలువెత్తు సాక్ష్యంగా పేర్కొంటూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను స్మరించుకుంటూ ఎంపీడీవో ఏ.రాజు, తాహసిల్దార్ ప్రకాష్ బాబు, ఇతర అధికార యంత్రాంగంతో కలిసి సోమవారం ఆయన చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ఆయన చేసిన ఆత్మత్యాగం తెలుగు ప్రజల చరిత్రలో చిరస్మరణీయమని అధికారులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష, ఆత్మత్యాగం దేశ చరిత్రలో అపూర్వమైన సంఘటనగా నిలిచిందన్నారు. తెలుగు ప్రజల గౌరవం కోసం ఆయన ప్రాణత్యాగం చేయడం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. నేటి తరాలు ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్, డిప్యూటీ ఎంపీడీవో ఎస్.వీర్రాజు, ఏపీఎం సత్తిబాబు, ఏపీఓ అరుణకుమారి, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా బాలా మందిర్ హైస్కూలులో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**కొత్తపేట, పెన్ పవర్ , మార్చి 16:** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేటలోని విద్యా బాలా మందిర్ హైస్కూలులో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామోజు అనురాధ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే లక్ష్యంతో ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. మద్రాసులో తెలుగు ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని పేర్కొన్నారు. ఆదీక్షలో భాగంగా 1952 డిసెంబర్ 15న ఆయన అమరుడైనట్లు తెలిపారు.

ఆయన త్యాగం ఫలితంగా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని,అనంతరం భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూకపేయి శివరత్నం,ఉపాధ్యాయులు సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## లింగంపర్తి గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.




**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 16:** మండల పరిధి లింగంపర్తి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహింపబడిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పౌష్టికాహారం విలువలపై న్యూట్రీషియన్ ఫుడ్ తయారీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ఆహార పదార్థాలు పౌష్టికాహారం తయారు చేయడంలో మహిళలతో పాటు పురుషులుకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ వేడుకల్లో మహిళలు తో పాటు పురుషులు ఆహార పదార్థాలు తయారీలోపోటీపడ్డారు.

న్యూట్రిషన్ ఫుడ్ తయారీలో పురుషులు తమ సత్తా చాటుకున్నారు. విజేతలకు సీడీపిఓ పద్మావతి చేతుల మీదగా బహుమతులు అందజేశారు.

బాల్య వివాహ నిర్మూలన దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సిడిపిఓ సూచించారు. అంగన్వాడీ సెంటర్లో అందించే న్యూట్రీషియన్ పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కుమారి, పలువురు గ్రామ ప్రముఖులు, అంగన్వాడి టీచర్స్ ,వర్కర్స్ పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి.

- నిరాశ్రయులైన 3 కుటుంబాలకు
- ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించాలి.
- గొంది కొత్తపల్లి అగ్ని ప్రమాద బాధితులకు మురళీకృష్ణంరాజు 30వేలు ఆర్థిక సాయం.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, మార్చి 16**: కాకినాడ జిల్లా శంఖవరం మండలం గొంది కొత్తపల్లి గ్రామ అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడమే కాకుండా, వారికి పక్కా గృహాలు నిర్మించాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నాయకులు, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గొంది కొత్తపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మూడు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేలు చొప్పున 30 వేల రూపాయలను ముదునూరి మురళీ కృష్ణంరాజు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్బంగా ఆయన బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పట్టించుకోకవడం దారుణమన్నారు.బాధితులకు తక్షణమే ఆర్థిక సహాయం చేసి, పక్కా గృహాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం,50 ఏళ్లకే పెన్షన్ వంటి అనేక అబద్దపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి మాట తప్పిన మీరు సర్వం కోల్పోయిన ఇటువంటి నిరుపేదలనైనా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఈగల అప్పారావు,సర్పంచ్ ఈగల విజయదుర్గ,రవికుమార్, వైసిపి సీనియర్ నాయకులు కోన బాబ్జి,కొత్తపల్లి డాక్టర్ యడ్ల సత్యనారాయణ,బౌరువాక గ్రామ సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ,గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు,పెద్దమల్లాపురం సర్పంచ్ దుర్గాభవాని సుంచెబాబు,గౌరంపేట ఎంపీటీసీ,జువ్వల దొరబాబు,దాడి పుత్రయ్య,యాళ్ల ఏసు బాబు,అంబటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరు మండలంలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

- 576 మందిలో 573 మంది హాజరు
- ముగ్గురు గైర్హాజరు





**కాజులూరు, పెన్ పవర్,మార్చి 16:**కాకినాడ జిల్లా కాజులూరు మండలంలో సోమవారం నిర్వహించిన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. మండలంలోని కొయ్యేరు, కాజులూరు, గొల్లపాలెం ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ విషయాన్ని ఎంఈఓ--1 డేవిడ్, ఎంఈఓ--2 పి. జాన్ మీడియాకు తెలిపారు.మండలంలో మొత్తం 576 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 573 మంది పరీక్ష రాశారు. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. కాజులూరు పరీక్షా కేంద్రంలో 267 మందికి గాను 266 మంది హాజరయ్యారు.ఒకరు గైర్హాజరయ్యారు. కొయ్యేరు పరీక్షా కేంద్రంలో 138 మంది విద్యార్థులు ఉండగా అందరూ పరీక్షలకు హాజరై నూరు శాతం హాజరు నమోదైంది. గొల్లపాలెం పరీక్షా కేంద్రంలో 171 మంది విద్యార్థులకు గాను 169 మంది హాజరుకాగా ఇద్దరు గైర్హాజరయ్యారు. మూడు పరీక్షా కేంద్రాల్లోనూ తొలి రోజు నిర్వహించిన తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి ముందే కేంద్రాలకు చేరుకున్నారు.ఇదిలా ఉండగా గొల్లపాలెం పరీక్షా కేంద్రానికి రెండుసార్లు స్క్వాడ్ బృందం రావడంతో కొంతసేపు విద్యార్థులు ఆందోళనకు గురైనట్లు సమాచారం. పరీక్షా కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే కొందరు వ్యక్తులు తప్పుడు సమాచారం ఇచ్చిన కారణంగా స్క్వాడ్ అక్కడికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. అధికారులు పరిస్థితిని సమీక్షించి పరీక్షలు సజావుగా నిర్వహించారు.

## గిరిజన గ్రామాల్లో పులి సంచారంపై మురళీ కృష్ణంరాజు ఆవేదన

- పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి పులిని బంధించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్
- పులి సంచారంతో పనులు లేక ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వ సాయం చేయాలని డిమాండ్.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 16:**
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం గిరిజన గ్రామాల్లో పులి సంచరిస్తుండంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని వైసీపీ నాయకుడు, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకుల, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజు మీడియాతో మాట్లాడుతూ అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న గిరిజన గ్రామాల్లో గత కొన్ని రోజులుగా పులి సంచరిస్తుండటంతో ప్రజలు రాత్రివేళ బయటకు రావడానికి,పగలుపూట పొలాల్లోకి వెళ్లడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొందన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి అటవీశాఖ అధికారులతో మాట్లాడి, కేంద్ర,రాష్ట్ర ప్రత్యేక బలగాలను రప్పించి పులిని వెంటనే బంధించి సురక్షిత అటవీ ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే పులి సంచారం కారణంగా పనులు లేక, ఎక్కడికి వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన గ్రామాల ప్రజలకు ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని ఆయన కోరారు.గ్రామాల్లో ప్రజల భద్రత కోసం అటవీశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని ప్రజలకు ధైర్యం కల్పించాలని మురళీ కృష్ణంరాజు విజ్ఞప్తి చేశారు.

## పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు.

- ఎంపీపీ సత్యనారాయణ.



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 16.** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను అర్పించిన మహోన్నతమైన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి జి రాజ్ మనోహర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి చివరికి పొట్టి శ్రీరాములు సాధించారని అన్నారు. ఆయన మరణం ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రాన్ని మనము అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం అశువులు బాసిన పొట్టి శ్రీరాములు శిరస్మరణీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం



- నూకాంబిక అమ్మవారి జాతరకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 16;** ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యమని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అన్నారు. ఆయన సోమవారం ఆలమూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా స్టేషన్‌లోని రికార్డులను, ఆహ్లాదకర వాతావరణాన్ని పరిశీలిస్తూ స్టేషన్ పనితీరును సమీక్షిస్తూ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులు అప్రమత్తంగా ఉండి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.అనంతరం చింతలూరు నూకాంబిక అమ్మవారి జాతర ఏర్పాట్లులో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. జాతరకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భక్తుల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ పర్యవేక్షణలో ఆలమూరు ఎస్ఐ జి నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జాతర నిర్వహణ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలాగే పోలీస్ పెట్రోల్ బంక్ నిర్మాణం పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పోలీసు శాఖకు చెందిన ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

# మా అంతిమ లక్ష్యం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే.

**-మేమంతా ఒక్కటే ముదునూరి మురళీకృష్ణంరాజు.**



**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 16**:మా పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో జిల్లా వైసిపి అధ్యక్షులు దాడిశెట్టి రాజా,ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జి ముద్రగడ గిరిబాబు నాయకత్వంలో కలిసి పనిచేస్తామని , మేమంతా ఒక్కటే అని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ నేత, నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు.సోమవారం పాత్రికేయులతో మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని మా పార్టీ నాయకులు ఎవరు అందుబాటులో ఉంటే వారు మానవతా దృక్పథంతో ముందుగా వచ్చి సాయం చేస్తుంటామే తప్ప మేమంతా ఒకటేనన్నారు.మా అందరి లక్ష్యం వైసీపీని బలోపేతం చేయడమే కాకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే అంతిమ లక్ష్యమన్నారు.

# వాడపల్లి ఆలయంలో అధ్యయనోత్సవాలు ఘనంగా





**గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు**

**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 16:** కొనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు రెండవ రోజు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం తీర్థ బిందె నదీజలాల సేకరణ కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి సహిత లక్ష్మీ హోమాన్ని నిర్వహించారు. తరువాత నిత్యసేవాకాలంలో దివ్యప్రబంధ పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవంలో భాగంగా పల్లకీ సేవ నిర్వహించి, అనంతరం స్వామివారిని గరుడ వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమాలు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు సారథ్యంలో నిర్వహించబడ్డాయి.కార్యక్రమం లో ధర్మకర్తల మండలి సభ్యులు కాస చాముండేశ్వరి, తమ్మన సాయి ప్రసాద్, మసకపల్లి త్రిమూర్తులు, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

